# కౌతవరంలో ముగ్గుల పోటీలు

**గుడ్లవల్లేరు, జనవరి 14 :** కౌతవరం షిర్డీసాయి మందిరంలో ఆదివారం సాయంత్రం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. బాబా ఆలయం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలకు ఆలయ చైర్మన్ కానూరి బాలు స్పాన్సర్‌గా వ్యవహరించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు, పురోహితులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి అందజేస్తున్న కానూరి బాలు

## అన్నదానానికి రూ.1.20 లక్షల విరాళం



బాలకృష్ణమోహన్‌కు చెక్కు అందజేస్తున్న ఎన్ఆర్ఐ సోదరులు

**గుడ్లవల్లేరు, జనవరి 18 :** కౌతవరం సాయిబాబా ఆలయంలో అన్నదా నానికి రూ.1.20 లక్షలను ఎన్ఆర్ఐలు విరాళంగా అందజేశారు. యనమల కుదురులో ఇటీవల మృతిచెందిన వెల గపూడి మల్లిఖార్జునరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు ఉజ్వల్, నాగేంద్ర కుమార్ (అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్), డాక్టర్ కృష్ణ నాగ్(యుఎస్ ఏలో కార్డియాలజిస్ట్) ఈ మొత్తాన్ని అందజేశారు. తమ తల్లి కానూరి శైలజ పుట్టిన ఊరు వడ్లమన్నాడు కావడంతో కౌతవరం షిరిడి సాయిబాబాబా ఆల యంలో అన్న సమారాధనకు ఈ మొత్తాన్ని అందజేశారు. చెక్కును సేవా ట్రస్టు చైర్మన్, బీజేపీ పెనమలూరు నియోజకవర్గ కన్వీనర్ కానూరి బాల కృష్ణమోహన్(బాలు)కి అందజేశారు.



కౌతవరం - నిడుమోలు రహదారి ఇలా..



డోకిపర్రు - పెసరమిల్లి వద్ద గోతులు

# పెసరమిల్లి - డోకిపర్రు రోడ్డులో ప్రాణసంకటం

**గుడ్లవల్లేరు, జనవరి 18 :** కౌతవరం - నిడుమోలు ప్రధాన రహదారిలో ప్రయాణం ప్రాణసంకటంగా మారింది. ఎన్నిసార్లు రహదారి నిర్మించినా పెసరమిల్లి - డోకిపర్రు మధ్య రోడ్డు కుంగిపోయి పెద్ద పెద్దగుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిలో పెసరమిల్లి నుంచి డోకిపర్రు నాగేంద్రస్వామి ఆలయం వరకు పంట కాల్వ ఉండడం వల్ల కేవలం ఆ ప్రాంతంలోనే రోడ్డు అధ్వాన్నంగా ఉంది. రహదారి వెంబడి దాదాపు రెండు, మూ డు కిలోమీటర్లకు నాలుగైదు చోట్ల కుంగిపోయింది. ఈ రోడ్డుకు కాల్వ గట్టుకు మధ్య కాంక్రీట్ వాల్ నిర్మించి రహదారి నిర్మిస్తేనే ఈ పరిస్థితి మారదు. ఇలా ఎన్నిసార్లు రోడ్డు పాడైనా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉండిపోతున్నారు. ఎన్నిసార్లు వేసినా అక్కడే పాడైపోవడం, దాన్ని ఫోటోలు తీసి పత్రికల్లో కథనాలు రాయడమేకాని సంబంధిత అధికారులు మాత్రం శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేడయంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి సమస్య పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు, ఆ రహదారిలో నిత్యం వెళ్లే ప్రయాణికులు కోరుతున్నారు.



### ప్రయాణం నరకం

రోజూ డోకిపర్రు నుంచి గుడ్లవల్లేరు వెళ్ళాల్సిన అవసరం ఉంది. కానీ గోతులతో ప్రయాణం అంటే విసుగొస్తోంది. ఈ గోతులు బాగుపడవు. మా తిప్పలు తప్పవు.

-ఎస్కె జాని, టైలర్



### కొత్త వారు బెంబేలెత్తుతున్నారు

డోకిపర్రు రోడ్డులో కొత్తవారు రావాలంటే భయపడుతున్నారు. ఆటోల్లో గోతుల్లో ప్రయాణంతో వల్లు గుల్లవుతోంది. ఎప్పుడు రోడ్డు బాగుచేస్తారో తెలిడయంలేదు.

- సలీమ్, గ్రామస్తుడు

# అన్నసమారాధన



కౌతవరంలో అన్న సమారాధన

**గుడ్లవల్లేరు, జనవరి 20 :** కౌతవరం షిర్డిసాయి ఆలయంలో శనివారం మూడు వేల మందికి అన్న సమారాధన జరిగింది. యలమకుదురుకు చెందిన వెలగపూడి మలికార్జునరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు యూఎస్ఏ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉజ్వల్ నాగేంద్రకుమార్, యూఎస్ఏ కార్డియాలజిస్ట్ కృష్ణనాగ్‌లు వితరణతో ఈ అన్నదాన సమారాధన జరిగింది. ఆలయ సేవా ట్రస్టు ఛైర్మన్ కానూరి బాలకృష్ణ మోహన్(బాలు), ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.



కొత్తవరంలో
శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

# 90 మందికి వైద్య సేవలు

**గుడ్లవల్లేరు, జనవరి 21 :** కొత్తవరం గ్రామంలో ఓంశ్రీసాయి దివ్య సత్సంగ్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. శిబిరంలో 90 మందికి వైద్య సేవలందించారు. తూము చలమయ్య (యూఎస్ఎ) వితరణతో కొల్లి అచ్చన్న ధర్మసత్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ బృందం, బాడిగ ఫణిభూషణరావు, విన్నకోట సుబ్రహ్మణ్యం, ఆర్.నాగరాజు, ప్రేమ్‌సాయి (కెఆర్‌పి)లు పాల్గొన్నారు.



బి.శ్రీనివాస చక్రవర్తి దంపతులకు అమ్మవారి చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ చైర్మన్, పీఆర్వో

# అన్నదాన పథకానికి విరాళం

**వన్‌టౌన్, జనవరి 22:** దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం శాశ్వత అన్నదాన పథకానికి సోమవారం గుడ్లవల్లేరు మండలం కౌతరం గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావు చక్రవర్తి దంపతులు రూ.1,01,117లను ఆలయపాలక మండలి చైర్మన్, పీఆర్‌ఓలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారిని అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆలయ వేదపండితులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం చైర్మన్ వై.గౌరంగబాబు, పీఆర్వో అచ్చుతరామయ్య వారికి అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం బహూకరించారు.

# టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి : ఎమ్మెల్సీ

**గుడ్లవల్లేరు, జనవరి 23 :** జిల్లా పరిషత్ విద్యార్థులు టెన్త్ పరీక్షలలో మంచి విజయాలు సాధించాలని ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కౌతవరం జడ్పీ హైస్కూల్‌లో టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఏపీ యూటీఎఫ్ గుడ్లవల్లేరు మండల శాఖ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమానికి బొడ్డు నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో కమలకుమారి, మండల విద్యాశాఖాధికారి బి.శంకర్‌నాథ్ బాబు, జిల్లా యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కె.వి.ఉమామహేశ్వరరావు, హెచ్ఎం వి.విజయకుమారి, జిల్లా కార్య దర్శులు గోవర్ధనరావు, సీతారామయ్య శ్రీనాథ్, ఎల్.నరేంద్ర పాల్గొన్నారు.

Timeline Photos

# ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు

**గుడివాడ, న్యూస్‌టుడే:** రాష్ట్ర ఐటీ, పంచాయతీశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగళవారం తెదేపా కార్యాలయంలో నిర్వహించారు. తెలుగు యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ (చంటి)లు కేక్ కోసి కార్యకర్తలకు పంచారు. బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో తెలుగు యువత జిల్లా ప్రచార కార్యదర్శి వడ్డాది నాగరాజు ఏర్పాటుచేసిన కేక్‌ను రావి, మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు కోశారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీచేసి అన్నదానం నిర్వహించారు. ప్రాంతీయ ఆరోగ్య కేంద్రంలో యలవర్తి యువసేన ఆధ్వర్యంలో రెడ్డి అప్పారావు నాయకత్వంలో గర్భిణులకు రావి, యలవర్తిలు పండ్లు పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, కౌన్సిలర్లు, నాయకులు తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు అట్లూరి శశి తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న రావి వెంకటేశ్వరరావు, గుత్తా చంటి తదితరులు

**కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే :** మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను కౌతవరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద తెలుగు యువత ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కొల్లి నానీ కేక్ కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్ నాగూర్, పడమట రమేష్, ఆర్‌వీవీ, అశోక్, పెందుర్తి వాసు, సమ్మెట నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



కేక్ కోస్తున్న నాని, తదితరులు

Like Share

# వార్డు సమస్యలు పరిష్కరించరూ..!

**▸ కౌతవరం వాసుల వినతి**

**గుడ్లవల్లేరు, జనవరి 31 :** అపరిష్కృతంగా వున్న సమస్యలు పరిష్కరించాలని కౌతవరం 1వ వార్డు ప్రజలు మంగళవారం మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళారు. కలెక్టర్, జేసీ అందుబాటులో లేకపోవడంతో సి-సెక్షన్ సూపరింటెండెంట్ సీహెచ్ శిరీషాదేవిను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1వ వార్డులో వున్న కాలువలో మురుగునీరు ప్రవహించడంవల్ల ఆప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, 350 కుటుంబాలు నివసిస్తున్న తమ ప్రాంతానికి తాగునీటి కొరత వెంటాడుతోందన్నారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. సూపరింటెండెంట్ శిరీషాదేవి స్పందించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ స్టేట్‌లీగ్ రిప్రజంటేటివ్, ఉమెన్స్ సెల్ ప్రెసిడెంట్ కేఎస్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

**స్పందించిన అధికారులు..**

వినతిపత్రం ఇచ్చిన వెంటనే కలెక్టర్ కార్యాలయం నుంచి స్పందన లభించింది. సాయంత్రానికే ఇరిగేషన్ ఈఈ వేణుగోపాల్ గుడ్లవల్లేరు లాకులవద్దకు వచ్చారు. ఎండ్లకోడు కాలువను పుల్లేరులోని మురుగును పరిశీలించారు. అనంతరం వార్డు మహిళలతో ఆయన మాట్లాడుతూ కాల్వలోకి మురుగు వదిలేవారిపై ఇప్పటికే నోటీసులు జారీచేశామని చెప్పారు. తగు చర్యలు చేపతామని చెప్పారు. అప్పటి వరకు వాడుకనీటిని ఇరిగేషన్ కార్యాలయం వెనుక ఉన్న చెరువు నుంచి వాడుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేసన్ జెఈలు సిద్దార్ధ, రాజ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.



వార్డు మహిళలతో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ